# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం




**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్ /.**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కో ఆర్డినేటర్ గా పనిచేసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. మొత్తం 60 డివిజన్ లకు గాను 44 డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించడంతో విజయం సాధించారు.బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు కేవలం సింగిల్ డిజిట్ కే పరిమితం అయ్యాయి.మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల టిపిసిసి కో ఆర్డినేటర్ గా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంచిర్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీఅధ్యక్షులు శ్రీమతి సురేఖ గార్లతో కలసి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఇంత భారీ విజయాన్ని సాధించి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు, టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గార్లు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి వారికి బహుమతిగా కార్పొరేషన్ విజయాన్ని అందించారు.మంచిర్యాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపిన ఆదరాభిమానాలకు బహుమతిగా పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**

మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామా యంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల ్లకుండా జరిగాయన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**

భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారుట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను



ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సదాశివపేట పట్టణంలో 26వ వార్డులో బిఆర్ఎస్ ఘనవిజయం





**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణములులోని 26వ వార్డులో టిఆర్ఎస్ ఘనవిజయం సాధించిన సందర్భంగావినియోగించుకున్న వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ సమాజం జిల్లా సలహాదారులు జయప్రకాశ్ పాటిల్, ఓటు వేసిన అక్క చెల్లెళ్లకు అన్నలకు నా యొక్క నమస్సుమాంజలని తెలియజేశారు శార్వలతో సన్మానం చేశారు కార్యకర్తలు నాయకులు వాడు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుపాల్గొన్నారు

# పిల్లల హక్కులు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన

**- భరోసా కోఆర్డినేటర్ సౌమ్య**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**

మెదక్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో శుక్రవారం మెదక్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు చట్టపరమైన హక్కులు, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భరోసా సెంటర్ భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ పిల్లల హక్కులు, బాలల రక్షణకు అమలులో ఉన్న చట్టాల గురించి వివరించారు. విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం, మొబైల్ ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరణలతో తెలియజేశారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు లేదా వివరాలు పంచుకోవద్దని సూచించారు.గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి స్పష్టంగా వివరించి, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఇతర నేరాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలు, నేరస్తులకు విధించే కఠిన శిక్షలను వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఎవరు అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థుల మానసిక దృఢత్వం పెంపొందించేందుకు ఫిల్లిస్ క్రిస్టల్ థెరపీ, సర్కిల్ ఆఫ్ లైట్, బీచ్ బాల్, స్టార్ ఫర్ ఫియర్, మేపోల్ వంటి పద్ధతులను కూడా వివరించారు. మహిళలు , పిల్లల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే కౌన్సిలింగ్తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, ఫేక్ కాల్స్, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదువుపై దృష్టి సారించి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, జిల్లాలో పిల్లల రక్షణ, మహిళల భద్రత మరియు చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ శ్రీ, లీగల్ అడ్వైసర్ శ్వేతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చర్లపల్లి చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించాలి.

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే**



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , నెమురి మహేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి చెరువు సుందరీకరణ పనులు వేగమంతం చేయాలని కోరడం జరిగింది.
సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి టౌన్,తెలంగాణ. మన్నే కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ దామోదర్ రాజనర్సింహా







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా క్యాలెండర్ 2026 మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహఆరోగ్య,సాంకేతిక శాఖ మంత్రి గారి చే ఆవిష్కరణ చేయడం జరిగింది.మన్నే సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘ నిర్మాణం తో పాటు విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని వారిని ఉన్నత స్థాయికి ఎదిగేటట్లు కృషి చేయాలని తెలియజేశారు.విద్య నే అన్నిటికీ పరిష్కారం అని కొనియాడారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణ,ప్రధాన కార్యదర్శి మన్నే వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుదయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి మన్నే శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ,శివకుమార్,మల్లేశం,రంగయ్య,సదాశివపేట మండలం ప్రధాన కార్యదర్శి కృష్ణ,కోశాధికారి నవీన్,ఉపాధ్యక్షులు శంకర్ కృష్ణ ,యాదయ్య ,గ్రిస్మంత్ కుమార్ ,వాట్పల్లీ మండల అధ్యక్షులు సాయికుమార్,ప్రధాన కార్యదర్శి శివయ్య,మన్నే రవి,రవీందర్ యాదగిరి ఈశ్వరయ్య,అందోల్ మండల అధ్యక్షులు రాములు,ప్రధాన కార్యదర్శి నాగరాజులక్ష్మణ్ యాదగిరి నివాస్,కిషోర్,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

